డిస్కంలో సరిపడా విద్యుత్ స్టాక్

పర్చేజ్ అండ్ మెటీరియల్ మేనేజ్‌మెంట్ సీఈ ఆనంద్

సిటీబ్యూరో, జనవరి 27(నమస్తే తెలంగాణ): దక్షిణ డిస్కంలో కాంట్రాక్టర్లు, వినియోగదారుల అవసరాలకు సరిపడా స్టాక్ ఉందని, వేసవిలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా పూర్తి ప్రణాళికతో ముందుకు పోతున్నామని టీజీఎస్పీడీసీఎల్ పర్చేజ్ అండ్ మెటీరియల్ మేనేజ్‌మెంట్ చీఫ్ ఇంజనీర్ ఆనంద్ తెలిపారు. సోమవారం టీజీఎస్పీడీసీఎల్‌లో స్టాక్‌పై సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ అత్యవసర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడైతే స్టాక్ తక్కువగా ఉంటుందో అక్కడ వెంటనే స్టాక్ తెప్పించాలని సూచించినట్లు సమాచారం. అన్ని స్టోర్లలో మెటీరియల్ రాబోయే వేసవికి తగినట్లుగానే ఉందని, ఇందుకు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్ ఐటమ్స్, కేబుల్స్ మొదలైన సామగ్రి అంతా ఉన్నదని ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఫైర్, సేఫ్టీ కోర్సుల శిక్షణకు దరఖాస్తులు

కాచిగూడ, జనవరి 27: నేషనల్ సెంటర్ ఫైర్, సేఫ్టీ, ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ఫైర్, సేఫ్టీ కోర్సులకు అర్హత, ఆసక్తి గల అభ్యర్థుల నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను కోరుతున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ అడపా వెంకట్‌రెడ్డి తెలిపారు. కాచిగూడలో సోమవారం ఆయన మాట్లాడుతూ, శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులు పేరొందిన ఎయిర్ పోర్ట్, అయిల్ కంపెనీలు, గ్యాస్ ఇండస్ట్రీస్, స్టార్ హోటల్స్, ఫార్మా ఇండస్ట్రీస్, రైల్వే, వివిధ కార్పొరేట్ సంస్థలలో అవకాశాలు పొందవచ్చని వెల్లడించారు. ఈ కోర్సులలో చేరేందుకు ఇంటర్, డిప్లమా, డిగ్రీ, బీజీ, ఇంజినీరింగ్ అభ్యర్థులు అర్హులుగా పేర్కొన్నారు. ఆసక్తి గల యువకులు ఫిబ్రవరి 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు www.ncttindia.com. లేదా 6302355872లో సంప్రదించాలని కోరారు.

గ్రామ, వార్డు సభల దరఖాస్తులపై స్పష్టత ఏదీ?

ఆందోళనలో దరఖాస్తుదారులు

మేడ్చల్, జనవరి 27(నమస్తే తెలంగాణ): మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో నాలుగు రోజులుగా జరిగిన గ్రామ, వార్డు సభలలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులపై స్పష్టత కరువైంది. మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో జరిగిన గ్రామ, వార్డు సభలలో పథకాలకు ఎంపిక కాని వారిని మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించిన అధికారుల సూచనల మేరకు దరఖాస్తులను చేసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసాకు సంబంధించిన దరఖాస్తులు జిల్లాలో 62,089 వచ్చాయి. అయితే, నాలుగు పథకాలను ఆదివారం ప్రారంభించిన విషయం తెలిసిందే. కాగా, పథకాల కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పుడు పరిశీలిస్తారన్నది మాత్రం, వచ్చే నెల ఫిబ్రవరి మొదటి వారం నుంచి అని చెబుతున్నప్పటికి పక్కాగా అధికారులు నిర్ధారించలేక పోతున్నారు. ఇందిర్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీలో నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామని ప్రభుత్వ ప్రకటనతో ఇప్పుడు స్వీకరించిన దరఖాస్తులలో మరింత జాప్యం జరుగుతుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

దరఖాస్తుల పరిశీలనను త్వరగా చేయండి

పథకాల వర్తింపు, స్వీకరించిన దరఖాస్తుల పరిశీలన, తదితర వ్యవహారాలను త్వరితగతన పూర్తి చేయాలని దరఖాస్తుదారులు డిమాండ్ చేస్తున్నారు. దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి పథకాలను వర్తింపజేయాలని కోరుతున్నారు. ప్రజా పాలనలో ఏడాది క్రితం దరఖాస్తులు చేసుకుంటే ఏడాది పూర్తయిన తర్వాత లబ్ధిదారులు ఎంపిక చేశారని, ఇప్పుడు గ్రామ, వార్డు సభలలో చేసుకున్న దరఖాస్తులను మాత్రం వెంటనే పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని దరఖాస్తుదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సుప్రీం తీర్పొచ్చినా.. వర్గీకరణ అమలేదీ?

తెలంగాణలో మొట్ట మొదట అమలు చేస్తామన్న సీఎం పలుకరే?

- వర్గీకరణను అడ్డుకుంటున్న ఎమ్మెల్యే వివేక్, భట్టి, ఎంపీ మల్లు
- మీట్ ద ప్రెస్‌లో మంద కృష్ణ మాదిగ

మీట్ ది ప్రెస్‌లో పాల్గొన్న మంద కృష్ణ మాదిగ, కె.వీరాహత్ అలీ, కె.నారాయణ

రవీంద్రభారతి, జనవరి 27: సుప్రీం కోర్టు తీర్పు వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేయడం లేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారని, అమలు చేసేందుకు ప్రత్యేక అర్డినెన్స్ తీసుకువచ్చి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొట్ట మొదటిగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం మంద కృష్ణ మాదిగ గుర్తు చేశారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో 'లక్ష డప్పులు–వేల గొంతుకలు' కార్యక్రమంపై సోమవారం మీట్ ద ప్రెస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు కె.వీరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె.నారాయణ హాజరయ్యారు. జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు మంద కృష్ణ మాదిగ సమాధానం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ, వర్గీకరణ అమలు కాకుండా మాల సామాజిక వర్గం ఒత్తిళ్లకు తలొగ్గిన సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణను అమలు చేయడం లేదన్నారు. అందుకే ఫిబ్రవరి 7వ తేదీన లక్ష డప్పులు, వేల గొంతుకలు కార్యక్రమాన్ని ట్యాంక్ బండ్‌పై నిర్వహిస్తామన్నారు. అర్డినెన్స్ తీసుకువచ్చి అమలు చేస్తానని, ఇప్పుడు వెనక్కి తగ్గిన సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 1వ తేదీన సుప్రీం కోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిందని, నాలుగు నెలల 26 రోజులు గడుస్తున్నా ఎందుకు వర్గీకరణను అమలు చేయడం లేదని విమర్శించారు. వర్గీకరణ చేయకుండానే ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేస్తున్నారని, గ్రూప్–1,2,3 అలు భర్తీ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారన్నారు. వర్గీకరణ చేయకుండానే టీచర్ పోస్టులను భర్తీ చేశారని చెప్పారు. ఈ మూడు మాటలకు కట్టుబడి ఉంటే తాము రోడ్డు ఎక్కాల్సిన అవసరం ఉండేది కాదన్నారు. అందుకే తాము సాంస్కృతిక, వాయిద్యా ఉద్యమాన్ని చేపడుతున్నామని వివరించారు. వర్గీకరణకు తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, టీడీపీ ఎమ్మెల్యేలు మద్దతు ఇచ్చారన్నారు. జాతీయ స్థాయిలో జేడీఎస్, ఆప్, శివసేన, ఆర్జేడీ పార్టీలు మద్దతు ఇచ్చాయని పేర్కొన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు తీర్పు ఇస్తే గంటలోపునే వర్గీకరణ రద్దు చేయించారని గుర్తు చేశారు. ప్రపంచంలోనే మొట్టమొదటి సాంస్కృతిక వాయిద్య ఉద్యమానికి హైదరాబాద్ వేదిక కాబోతుందన్నారు. వర్గీకరణకు చేయవద్దని భట్టి విక్రమార్క, వివేక్ వెంకటస్వామి, మల్లు రవిలు అడ్డుపడుతున్నారని, తెలంగాణ ఉద్యమంలో సీమాంధ్ర పెట్టుబడిదారులు లగడపాటి రాజ్‌గోపాల్ అడ్డుపడ్డారని, ఇప్పుడు వర్గీకరణకు భట్టి విక్రమార్క, మల్లు రవి, వివేక్ వెంకట స్వామిలు అడ్డుపడుతూ మాదిగల పొట్ట కొడుతున్నారన్నారు. పద్మశ్రీ అవార్డు తనకు ప్రకటించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారన్నారు. కానీ, తాము పంపించిన జాబితాలో ఎవ్వరికి రాలేదన్నారని మంద కృష్ణ మాదిగ అన్నారు. మాల సామాజిక వర్గం గద్దర్, గోరటి వెంకన్న, అందెశ్రీ లాంటి పేర్లు పంపించారని, కేవలం లేఖ రాసి ఊరుకున్నారేమోనని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. పద్మశ్రీ అవార్డులు ఇవ్వాల్సిన వ్యక్తుల ప్రతిభ గురించి కేంద్రానికి చెప్పి ఇప్పించాల్సిందని చెప్పారు. మాదిగ రిజర్వేషన్‌తో పాటు సామాజిక ఉద్యమాలు నడిపిన నేపథ్యం తమకు ఉందన్నారు. ఆరోగ్యశ్రీ, వికలాంగుల పెన్షన్ లాంటి సామాజిక మార్పులు తీసుకొచ్చిన చరిత్ర తనదని మంద కృష్ణ మాదిగ అన్నారు.

కేసీఆర్ కప్ 2025 బ్రోచర్‌ను విడుదల చేస్తున్న మాజీ మంత్రి కేటీఆర్

కేసీఆర్ కప్ 2025 బ్రోచర్ ఆవిష్కరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 27: తెలంగాణ అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కేసీఆర్ కప్–2025 బ్రోచర్‌ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే కేటీఆర్ సోమవారం ఆవిష్కరించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తుంగ బాలు, కార్యక్రమ నిర్వాహకుడు కొంపెల్లి నరేశ్, నేతలు బోయపల్లి నాగరాజు, కురువ పల్లయ్య, రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొంపెల్లి నరేశ్ మాట్లాడుతూ, యేటా నిర్వహించే విధంగానే ఈ ఏడాది సైతం కేసీఆర్ జన్మదినమైన ఫిబ్రవరి 17న కేసీఆర్ కప్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన జట్టుకు రూ. 30,000 నగదు బహుమతితో పాటు ట్రోఫీ అందజేస్తామని వివరించారు.

ఫుట్‌పాత్ వ్యాపారులకు మార్గదర్శకాలు అవశ్యం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

పద్మారావునగర్‌లో ఫుట్‌పాత్ వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని

బన్సీలాల్‌పేట్, జనవరి 27: ఎన్నో ఏండ్లుగా ఫుట్‌పాత్‌లపై వ్యాపారమే జీవనాధారంగా ఉంటున్న వారి పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పద్మారావునగర్‌లోని ఫుట్‌పాత్ వ్యాపారులు, పార్కు వాకర్స్ కమిటీ ప్రతినిధులతో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సరైన మార్గదర్శకాలతో వారికి వ్యాపారాలు చేసుకునే వెసులుబాటు కల్పించాలని ఆయన అధికారులను కోరారు. లక్షలాది రూపాయలను వెచ్చించి పద్మారావునగర్ పార్కును అభివృద్ధి పరిచామని, తద్వారా వాకర్స్ సంఖ్య కూడా పెరిగిందన్నారు. కాబట్టి, పార్కుకు వచ్చే వాకర్స్‌కు గాని, కాలనీ ప్రజలకు గాని ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు. వాహనాల పార్కింగ్ సక్రమంగా పెట్టాలని, ఇష్టానుసారంగా దుకాణాలను పెట్టకూడదని ఆయన వ్యాపారులను ఆదేశించారు. బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత, జీహెచ్ఎంసీ డీసీ సమ్మయ్య, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, జల మండలి జీఎం వినోద్ కుమార్, హార్టికల్చర్ అధికారి గణేశ్, పార్కు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.బాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జి.పవన్ కుమార్ గౌడ్, వెంకటేశన్ రాజు, కే.లక్ష్మీపతి, ఏసూరి మహేశ్, శ్రీకాంత్ రెడ్డి, పుష్వంత్ రెడ్డి, ముక్క శ్రీను, అంబులెన్స్ సురేశ్, ప్రేమ్ కుమార్, గజ్జెల శ్రీను, కుశాల్, మహేందర్, చక్రధర్ యాదవ్, సుధాకర్ రెడ్డి, హరిచారి, హమ్‌రాజ్ పాల్గొన్నారు.

ఐఎఫ్ఎస్ అధికారులకు ఐదు రోజుల శిక్షణ

పట్టణ అటవీ నమూనాలు, ఉత్తమ పద్ధతులపై అవగాహన

ఐఎఫ్ఎస్ శిక్షణ తరగతుల్లో పాల్గొన్న అధికారులు

సిటీబ్యూరో, జనవరి 27(నమస్తే తెలంగాణ): 'పట్టణ అటవీ నమూనాలు, ఉత్తమ పద్ధతులు' అనే అంశంపై ఐఎఫ్ఎస్ అధికారులకు ఐదు రోజుల శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని హైదరాబాద్‌లోని ఐసీఎఫ్ఆర్ఈకు చెందిన అటవీ జీవ వైవిధ్య సంస్థ తెలిపింది. ఈ మేరకు కార్యక్రమాన్ని తెలంగాణ అటవీ శాఖ పీసీసీఎఫ్, కంపా సీఈవో డాక్టర్ సి.సువర్ణ సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 27 నుంచి 31 వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపింది. పట్టణ ప్రాంతాల్లో పర్యావరణ వ్యవస్థ సేవలు, నివాసాలను పునరుద్ధరించడం, మెరుగుపరచడం కోసం ప్రణాళిక రూపకల్పన, ఫైనాన్సింగ్, బహుళ వాటాదారులతో కూడిన పట్టణ అటవీ నమూనాల అభివృద్ధి గురించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపింది. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు చెందిన నిపుణులు వారి అభిప్రాయాలు, ఆలోచనలు, అనుభవాలను ఐఎఫ్ఎస్ అధికారులకు వివరిస్తారని వెల్లడించింది. శిక్షణ తరగతులకు అవసరమైన నిధులను భారత పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ సమకూరుస్తుందని ప్రకటించింది. ఐసీఎఫ్ఆర్ఈ – అటవీ జీవ వైవిధ్య సంస్థ డైరెక్టర్ ఈ వెంకట్‌రెడ్డి, శాస్త్రవేత్త డాక్టర్ హుకుమ్ సింగ్, ఐఎఫ్‌బీ సందీప్ ప్రాటి, ఐఎఫ్‌బీ సిబ్బంది, ఆరు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం నుంచి ఏడుగురు అధికారులు శిక్షణలో పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

164 అర్జీలను స్వీకరించిన కమిషనర్ ఇలంబర్తి

సిటీబ్యూరో, జనవరి 27(నమస్తే తెలంగాణ): ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడంపై దృష్టి సారించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి పలు సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన ప్రజల నుంచి కమిషనర్ ఇలంబర్తి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో ఆయా విభాగాలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా అందుతున్నందున వాటి పరిష్కారంపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని సూచించారు. టౌన్ ప్లానింగ్ సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కాగా, ప్రజావాణి ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా ఆరు విన్నపాలు రాగా, సత్వర పరిష్కారానికి ఆయా విభాగాలకు పంపించినట్లు కమిషనర్ పేర్కొన్నారు.

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 73 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 41, ఇంజినీరింగ్ మెయింటనెన్స్ 8, హౌసింగ్ 4, ట్యాక్స్, ఫైనాన్స్, ల్యాండ్ అక్విజేషన్, వెటర్నరీ, యూబీడీ విభాగాలకు 3 చొప్పున, ఎలక్ట్రికల్ 2, శానిటేషన్, హెల్త్, ఎస్టేట్స్ విభాగాలకు 1 చొప్పున ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 91 అర్జీలు రాగా, అందులో కూకట్‌పల్లిలో 45, సికింద్రాబాద్‌లో 16, శేరి లింగంపల్లిలో 17, చార్మినార్‌లో 6, ఎల్బీనగర్‌లో 7 అర్జీలు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.

అనురాగ్ వర్సిటీలో తేజస్ 2కే 25 ఆవిష్కరణలు

పోచారం, జనవరి 27: పోచారం మున్సిపాలిటీ వెంకటాపురంలోని అనురాగ్ యూనివర్సిటీలో సోమవారం తేజస్ 2కే 25 ఆవిష్కరణల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దాదాపు 200 మంది విద్యార్థులు ఎలక్రానిక్, ఎలక్ట్రిక్‌కు సంబంధించిన వివిధ ఆవిష్కరణలు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను తిలకించడానికి పరిసర ప్రాంతాలలోని దాదాపు 30 ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు సుమారు 2వేలకు పైగా పాల్గొని ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రదర్శించిన ఆవిష్కరణలను ఆసక్తికరంగా తిలకించారు. ఈ కార్యక్రమాన్ని యూనివర్సిటీ డైరెక్టర్ పల్లా అనురాగ్, డాక్టర్ ఎస్.గ్లోరీ స్వరూప, డాక్టర్ శాంత టౌటం, అర్జున్ కుమార్ రుమల్లా,అనురాగ్ యూనివర్సిటీ సీఈఓ శ్రీమతి నీలిమ, వీసీ డాక్టర్ అర్చన, డీన్ డాక్టర్ విజయ్ కుమార్, ప్రొ. యూబీ దేశాయ్, చాన్స్‌లర్ బాలాజీ ఉట్ల, వైస్ చైర్మన్ నీలిమలు ప్రారంభించారు.

బీసీలను అణగదొక్కేందుకు సీఎం రేవంత్ కుట్రలు

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, తదితరులు

కాచిగూడ,జనవరి 27: సీఎం రేవంత్‌రెడ్డి బీసీలను అణగదొక్కేందుకు కుట్రలు పన్నుతున్నాడని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ధ్వజమెత్తారు. మేడ్చల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో కాచిగూడలోని అభినందన్ హోటల్‌లో సోమవారం సమావేశాన్ని జరిగింది. ఇందుకు ముఖ్య అతిథిగా ఆర్. కృష్ణయ్య హాజరై మాట్లాడారు. ప్రభుత్వం పులి మీద సవారి చేస్తున్నదని ఆరోపించారు. తెలంగాణలో నిర్వహించే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను 20 నుంచి 42 శాతానికి పెంచకుండా ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్రం అగ్ని గుండం అవుతుందని హెచ్చరించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం పెంచాలని ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేసి, చట్టం చేసి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. పల్లె నుంచి పట్నం వరకు బీసీ వాదం బలంగా ఉన్నదని, రానున్న కాలం బీసీల రాజ్యమేనని వెల్లడించారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించడానికి రాజ్యాంగాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. 56 శాతం బీసీలు ఉన్నప్పటికి బానిసలుగా బతుకుతున్నారని, బీసీలు రాజ్యాధికార దిశగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమం లాగా బీసీ ఉద్యమం వచ్చినప్పుడే బీసీల బతుకులు మారుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నీలం వెంకటేశ్, అంజి, వేముల రామకృష్ణ, సి.రాజేందర్, నందగోపాల్, రాజు, ఉదయ్, జయంతి గౌడ్, రఘుపతి, నిఖిల్, అంజనేయులు, రవి యాదవ్, బాలయ్య ముదిరాజ్, గణేశ్, నరేశ్, శ్రవణ్, మనుదీప, నాని, సాయిప్రసాద్ పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

చిక్కడపల్లి, జనవరి 27: పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఏ. రాజేంద్రబాబు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అధ్యక్షుడు రాజేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి ఎంవీ నరసింగ రావు మాట్లాడుతూ, ఇటీవల పదవీ విరమణ సమయంలో రావలసిన డబ్బులు చెల్లించక పోవడం దారుణమన్నారు. తాము ఇంత కాలం దాచుకున్న జీపీఎఫ్ డబ్బులు కూడా ఇవ్వకుండా ప్రభుత్వం కాలాయాపన చేయడం సహించరాని విషయమన్నారు.

పరిచయ వేదికలతో వివాహాలు సులభతరం

ఎమ్మెల్సీ సురభి వాణీదేవి

బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికకు విశేష స్పందన

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, నాయకులు జగన్మోహన్ శర్మ, రామేశ్వర్ రావు, రాజేశ్వర్ రావు, మునిపల్లె శ్రీనివాస్ తదితరులు

ఎల్బీనగర్, జనవరి 27: పలు సామాజిక వర్గాలకు సంబంధించి పరిచయ వేదికల ద్వారా వివాహాలు సులభంగా అవుతాయని ఎమ్మెల్సీ సురభి వాణీదేవి అన్నారు. తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం జరిగిన బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మునిపల్లె శ్రీనివాస్ అధ్యక్షతన కొత్తపేటలోని, శ్రీనివాస ఫంక్షన్ హాల్ జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, కార్పొరేటర్ పవన్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వాణీదేవి మాట్లాడుతూ, బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక ఏర్పాటు అభినందనీయమన్నారు. ఇలాంటి వివాహ పరిచయ వేదికల ద్వారా సులభతరంగా వివాహాలు నిశ్చయం అవుతాయన్నారు. ఈ వేదిక ద్వారా వేలాది మంది పాల్గొనడం మంచి మార్పుగా పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపల్లి జగన్మోహన్ శర్మ, వర్కింగ్ ప్రసిడెంట్ మోత్కూరు రామేశ్వర్ రావు, గొల్లపూడి రాజేశ్వర్ రావు, గ్రేటర్ అధ్యక్షుడు మునిపల్లె శ్రీనివాస్, స్వర్ణలత, భాస్కరమూర్తి, రఘునందన్, నాగరాజు, విజయలక్ష్మీ, శశిధర్, విశ్వనాథ్, పార్థసారథి, పల్లవి, కల్పవల్లి పాల్గొన్నారు.

31న గద్దర్ 77వ జయంత్యుత్సవాలు

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అల్లం నారాయణ, క్రాంతి కిరణ్, శంకర్, సూర్యకిరణ్

ఖైరతాబాద్, జనవరి 27: గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 31న రవీంద్రభారతిలో ఉదయం 11 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రజా యుద్ధ నౌక గద్దర్ 77వ జయంత్యుత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు, గద్దర్ కుమారుడు జీవీ సూర్యకిరణ్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్సవాల పోస్టర్లను తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, క్రాంతికిరణ్, దర్శకుడు శంకర్, కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఉత్సవాల్లో భాగంగానే గద్దర్ సాహిత్యం, పుస్తకాల ఆవిష్కరణ ఉంటుందని, ఆయన జీవితంలోని పలు అంశాలపై వక్తలు ప్రసంగిస్తారని తెలిపారు.

కాకతీయ నిర్మాణ శైలిని ప్రపంచానికి చాటేలా..

ముగిసిన చిత్రకారుల స్కెచ్చింగ్ టూర్

సిటీబ్యూరో, జనవరి 27(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ నుంచి సుమారు 45 మంది ఆర్టిస్టులు తెలంగాణలోని కాకతీయ నిర్మాణాల గొప్పతనాన్ని తమ కళా ప్రతిభతో ప్రపంచానికి తెలియజెప్పేందుకు స్కెచ్చింగ్ టూర్ నిర్వహించారు. రెండు రోజుల పాటు సాగిన ఈ టూర్‌లో ఆర్టిస్టులు నిర్మాణాలు, శిల్పాల చిత్రాలను గీశారు. జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా స్కెచ్చింగ్ టూర్ జరిగిందని ప్రముఖ ఆర్టిస్టు నాగ ప్రసన్న తెలిపారు. కాకతీయుల కాలం నుంచి శిల్ప సంపదను ఆర్టిస్టులు తమ కుంచెతో గీసిన చిత్రాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇందులో చిత్రకారులు ప్రసన్న జ్యోతి, చిత్రలేఖ, తదితరులు పాల్గొన్నారు.

టీవీ జర్నలిస్టులకు పురస్కారాలు ప్రదానం

పురస్కార గ్రహీతలతో ఎమ్మెల్సీ మధుసూదనాచారి, రామచంద్రమూర్తి

ముషీరాబాద్, జనవరి 27: చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో విద్యార్థి నాయకుడు ఫణి భార్గవ్ సంస్మరణ సభ, టీవీ జర్నలిస్టులకు నగదు పురస్కార ప్రదానోత్సవం సోమవారం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారి ముఖ్య అతిథిగా పాల్గొని ఫణిభార్గవ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం, టీవీ జర్నలిస్టులు గండ్ర నవీన్, పి.రాధిక, పి.జ్యోతి, టి.క్రాంతి, అమృత శ్రీవర్షిణిలకు నగదు పురస్కారం అందచేసి ఘనంగా సత్కరించారు. అదే విధంగా సినీయర్ సంపాదకులు ఎస్. వినయ్ కుమార్‌కు ఆత్మీయ సత్కారం చేపట్టారు. కార్యక్రమంలో ప్రముఖ సంపాదకులు కె.రామచంద్రమూర్తి, డా. ఎంకె రాము, బైస దేవదాసు, రాధిక, గానసభ అధ్యక్షుడు కళా జనార